

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 22 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7


## భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి 45 కోట్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్

**వలిగొండ, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 45 కోట్లను మంజూరు చేశారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి 45 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన జీవోను కూడా తక్షణమే విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగిందని మిగిలిన పనులు అన్నింటిని కూడా సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. తాను కోరగానే ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 45 కోట్లను మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తెలిపారు.



# కందగట్ల గట్టికల్లు ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన మంత్రి



**ఆత్మకూర్ఎస్ ఏప్రిల్ 21(మనం న్యూస్):** మండల పరిధిలోని కందగట్ల, గట్టికల్లు గ్రామాలలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1131 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ధాన్యం 90వేల మెట్రిక్ టన్నులను సేకరించే విధ ంగా చూస్తున్నామని, చివరి గింజవరకు కొనుగోలు చేసే విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, ఎంపిపి స్వర్ణలత, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభకాంక్షలు తెలిపిన మంత్రి, కలెక్టర్

సర్వమత సమ్మేళానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా నిలిచిందని, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ పండుగను ముస్లిం, మైనార్టీ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని శుభకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అల్లా కరుణ చూపాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.





# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లు

- గుట్టు విప్పని అధికార యంత్రాంగం...
- దండిగా అధికారుల అండదండలని ఆరోపణలు
- అనుమతులు లేని వెంచర్లలో స్థలాలు కొని నష్ట పోతున్న అమాయకులు
- అక్రమ వెంచర్ల పై అధికారుల చర్యలు శూన్యం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21(మనం న్యూస్ ) ః** నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజనల్ పంచాయితీ పరిధిలో అక్రమ వెంచర్ల హవా జోరుగా కొనసాగుతుంది.. ...నామ మాత్రంగా...నాలా పర్మిషన్ పొందుతున్నప్పటికి..... జీపీలకు 10 శాతం స్థలం కేటాయించట్లేదు. వెంచర్...భూమిలో 15 శాతం భూమిని...గ్రామ పంచాయతీ పేరిట మార్టి గేజ్ చేసి...వెంచర్ ను రూల్స్ ప్రకారం రోడ్లు, కరెంట్, డ్రైనేజీ, నీటి వసతి...అన్ని రకాల అభివృద్ధి చేశాక... వెంచర్ మార్టిగే జ్ ను... విడుదల చేయాల్సి ఉంటుంది. .అయితే...ఈ వెంచర్ల లో అభివృద్ధి పక్కన పెడితే.... ఇల్లీ గల్ వెంచర్లు ఏర్పాటు చేసిన...మిర్యాలగూడ పంచాయితీ రాజ్ శాఖ...ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ..గమనార్హం. పర్మిషన్ లేని వెంచర్లలో హద్దు రాళ్లను తొలగించకపోవడంతో..ఆ అక్రమ వెంచర్లల్..ప్లాట్లు కొనుగోలు చేసి...అమాయకులు నష్టపోతున్న... తరుణంలో...కనీసం ఇది అక్రమ వెంచర్ అని..బోర్డు ఏర్పాటు చేయలేని దుస్థితిలో...పంచాయితీ రాజ్ అధికారులు ఉన్నారు. డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ నుంచి ఆఫీస్ స్టాఫ్ వరకు.. ఎవరూ... ఏ టైమ్ లో...టూర్ లో ఉంటారో.... లేక..లీవ్ లో ఉంటారో అర్దం కానీ పరిస్థితి నెలకొంది. పంచాయితీ రాజ్ ఆఫీస్ కు చెందిన... కొందరూ అక్రమ వెంచర్లలో బినామీ పేర్లతో..ప్లాట్లు కొనుగోలు చేసి ...రియల్ వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపణల ఉన్నాయి.




# ప్రతిఒక్కరూ సేవగుణాన్ని అలవర్చుకోవాలి

### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్ం ,ఏప్రిల్21(మనంన్యూస్ ):** పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు ముక్కా పృద్వీకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లివేంద్రాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం దృష్ట్యా వివిధ పనులకు వచ్చే ప్రజల కొరకు చల్లివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, వీర్లపాటి భాస్కర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్, వంగవీటి సాయిబాబా, ఉప్పల రామనరేష్, ఐవిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీలార ఒక్కసారి ఆలోచించండి ఎవరిది రాజకీయ బిక్ష

## – నూకల గోపాలస్వామి



**కోదాడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :**
బిసి రాజకీయ నాయకులు నాకు ఆ నాయకుడు లేదా ఆ రాజకీయ పార్టీ రాజకీయ బిక్ష పెట్టాడు లేదా పెట్టింది అని గొప్పగా చెప్పుకుంటున్నారు.కానీ అన్ని రాజకీయ పార్టీలకు ఆ పార్టీల నాయకులకు రాజకీయ భిక్ష పెట్టింది 56% ఓట్లు ఉన్న బీసీలే రాజకీయ పార్టీలకు జేజేలు కొట్టి జెండాలు మోసే నాయకత్వానికి కార్యకర్తలుగా పనిచేస్తుంది బీసీలేఇతర పార్టీ కార్యకర్తలతో గొడవలు పడి కొట్లాటలకు వెళ్లి కేసులు,జైళ్లు,రౌడీ షీట్లు.మ,అట్రాసిటీ కేసులు అన్ని అధినాయకత్వం మెప్పు కోసము చేసినవే కానీ తన కుటుంబం కోసం కానీ తన సమాజం కోసం కానీ చేసినవి కావు కులానికొక ఎమ్మెల్యే సీటు లేదా ఎమ్మెల్సీ సీటు లేదా నామినేటెడ్ పోస్ట్ వీటికి కులం మొత్తం వారికి సన్మానాలు సత్కారాలు ఇదే బీసీల గతం మరియు వర్తమానం కానీ ఇది భవిష్యత్తు కారాదు అని అనంతగిరి మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు నూకల గోపాలస్వామి తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ గొల్ల కురుమలను బాగు చేయటానికి అయితే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యాదవులకి ఐదు లక్షల రూపాయలు వారి అకౌంట్లో వేసి మీకు నచ్చిన వస్తువు కొనుక్కొని అభివృద్ధి చెందండి అని చెప్పాలి కానీ ప్రభుత్వం గొల్ల కురుమల పట్ల సవితి తల్లి ప్రేమ చూపుతున్నది ఉదాహరణకు మొదటి విడత గొర్రెలు ప్రారంభించి నేటికీ ఏడున్నర సంవత్సరాలు కావస్తున్నది అనేకమంది డీడీలు తీసి ఇబ్బంది పడ్డదాకలాలు తెలంగాణ రాష్ట్రంలో చాలా ఉన్నాయి.కానీ ప్రభుత్వం ఎక్కడైతే మధ్యంతర ఎన్నికలు వస్తున్నాయో అక్కడ రెండో విడత గొర్రెల పంపిణీ తెరమీదకి తీసుకొస్తున్నది ఎన్నికలు వస్తే తప్ప గొల్ల కురుమల గొర్రెల పంపిణీ ప్రభుత్వానికి గుర్తు రావడం లేదు ఉదాహరణకు హుజూర్నగర్ ఎన్నికలు హుజురాబాద్ ఎన్నికలు నాగార్జునసాగర్ ఎన్నికలు నిన్నగాక మొన్న మునుగోడు ఎన్నికలు ఎక్కడైతే ఎన్నికలు వస్తున్నాయో అక్కడ గొర్ల రెండో విడత అని చెప్పి యాదవులను ఓట్ల రాజకీయంగా ఆడుకుంటున్నారు తప్ప యాదవులకు గొర్రెల పంపిణీ వల్ల ఒరిగింది ఏమీ లేదు మునుగోడు ఎన్నికల్లో గొల్ల కురుమలకు వారి అకౌంట్లో నగదు బదిలీ చేస్తామని వాగ్దానం చేసి డబ్బులు వారి అకౌంట్లో వేసి మళ్లీ వాపస్ తీసుకున్న చరిత్ర ఈ అధికారులకు ప్రభుత్వానికి ఉన్నది ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది కానీ మేము ప్రభుత్వాన్ని కోరిది ఒక్కటే దయచేసి గొల్ల కురుమలకు గొర్రెలు చూపెట్టి గొర్రెలతో పోల్చకండి మీకు యాదవుల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి ఉంటే తక్షణమే డిడి విధానాన్ని రద్దు చేయాలి అన్నారు.అదేవిధంగా దళిత బందు లెక్క గొల్ల కురుమల బందు తక్షణమే ప్రవేశపెట్టాలి ఒక కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇచ్చి యాదవులను అభివృద్ధి పరచాలి కానీ ఒక లక్ష ఇరవై వేల రూపాయలు నువ్వు ఇచ్చి గొల్ల కురుమలు గొర్రె లెక్క నీవు బ్రతకాలి అనడం సరైనది కాదు అని అన్నారు.యాదవులు ఉద్యోగాలు చేయెద్దా యాదవులు చదువుకోవద్ద యాదవులు వ్యాపారం చేయవద్ద కానీ నువ్విచ్చిన గొర్రెపిల్ల మాత్రం కాశి బతకాలి నువ్వు మొదటి విడత ఇచ్చిన గొర్లు ఎన్ని బతికినయి ఎంత మంది యాదవులు ప్రయోజకులైనరు కనీసం చచ్చిన గొర్లకు ఇన్సూరెన్స్ వచ్చిందా ఉన్న గొర్లను మేపేందుకు స్థలాలు ఉన్నాయా అసలు గొర్రెల కాపరుల స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయో ఒక్కసారి మీ ప్రభుత్వ అధికారులు అధ్యయనం చేసి ఉంటే బాగుంటదని మా ఆలోచన అయ్యా ఒక్కొక్క లబ్ధిదారుడు 47350 రూ, డిడి తీస్తే నూటికి 70% గొల్ల కురుమలు నిరుపేదలే ఉన్నారు. డీడీలు తీయలేని దీనాది స్థితిలో ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి మా పైసలతో నీ ప్రభుత్వం, మధ్య దళారులు బాగు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నదే తప్ప యాదవుల ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తున్నట్టు కనపడటం లేదు మేం జిఎంపిఎస్ గా మిమ్ములను కోరుతున్నాము డీడీలు లేకుండా 18 సంవత్సరాల నిండిన వాళ్లందరికీ ఐదు లక్షల రూపాయలు వారి అకౌంట్లో వెయ్యాలి.ఇండ్లు లేనివారికి ఇండ్లు స్థలాలు లేని వరకు స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మించుకోవడానికి పది లక్షల రూపాయలు యాదవులందరికీ మెడికల్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా వాటితో పాటు మా యాదవ విద్యార్థులందరికీ ఉపాధి విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి 50 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్క కాపరికి నెలకు 5000 రూపాయల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన కాపరికి రైతు భీమా లెక్క పది లక్షల రూపాయలు ఇవ్వాలి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు యాదవులకు వర్తించే విధంగా చూడాలి వాటితో పాటు ప్రతి జిల్లాలో యాదవ డిగ్రీ కాలేజీ నిర్మించి యాదవ విద్యార్థులు చదువుకోవడం కోసం మౌలిక వసతులు కల్పించాలి ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ కట్టించి ఇవ్వాలి అనేకమందికి కులాల పేరుతో వృత్తుల పేరుతో కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రభుత్వం యాదవులకు మాత్రం ఎందుకు ఏర్పాటు చేస్తలేదో చెప్పాలి. జి.ఎం.పి.ఎస్ గా మేము ప్రభుత్వాన్ని కోరుచున్నది ఒక్కటే మా యాదవుల సమస్యలన్నిటినీ ఆధ్యాయం చేసి తక్షణమే పరిష్కారం మార్గము చూపకపోతే రానున్న కాలంలో గొల్ల కురుమలు ఈ ప్రభుత్వాన్ని పద్ధతించుతారు కబార్బరు అని అనంతగిరి మండల బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు నూక గోపాల స్వామి యాదవ్ అన్నారు.

# ఫార్మా కంపెనీలను తరిమి కొట్టే వరకు ఉద్యమం ఆగదు

## బీఆర్ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం

**మునుగోడు ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ఫార్మా కంపెనీలను ఇక్కడ నుండి తరమి కొట్టే వరకు ఉద్యమం ఆగదని బీఆర్ఎస్ గట్టుప్పల మండల కన్వీనర్ ఈడెం కైలాసం అన్నారు. శుక్రవారం కిష్టాపురం గ్రామంలో ఫార్మ కంపెనీల ఏర్పాటును వ్యతిరేకిస్తూ ప్రారంభించిన రిలే నిరాహార దీక్ష ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబాటుకు గురై ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ఫార్మా భూతం నియోజకవర్గాన్ని కబలించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. ఫార్మా కంపెనీల యజమానులకు ప్రభుత్వం నియమించిన ఇండస్ట్రియల్ ఏరియాలో కంపెనీలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం సూచించిన విధంగా కంపెనీలను నడుపుకోవాలని కోరారు. ఇక్కడి ప్రాంతపు భూములు తక్కువ ధరలకు కొనగోలు చేయవచ్చనే దురాలోచనతో కంపెనీలను ఇక్కడ ఏర్పాటు చేయాలనుకోవడం సరైన నిర్ణయం కాదన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలకు పోరాటాలు చేయడం కొత్తేమి కాదని ఇలాంటి కంపెనీలు ఎన్ని కుట్రలు చేసినా తరమి కొట్టే వరకు ఉద్యమాలను ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,



బిఎస్పి మండల అధ్యక్షులు గుర్రాల సైదులు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాసం, ప్రజా నాయకుడు బోయ లింగస్వామి,కమిటీ గౌరవ సభ్యులు పోగుల సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆకుల అనిల్,ఫార్మా వ్యతిరేక కమిటీ గ్రామ అధ్యక్షులు నందిపాటి వెంకన్న, వార్డు సభ్యులు బోయ సతీష్,ఉపాధ్యక్షులు సింగనేని శ్యాంసుందర్, కోశాధికారి శేఖర్, గట్టుపల్ ఫార్మా వ్యతిరేక పోరాట నాయకులు భీమగాని మల్లేశం, రావుల పర్వతాలు, రాజశేఖర్, అనిల్, మునుకుంట్ల భూపాల్, మహేశ్వరం భరత్, సురిగి స్వామి, మునుకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**మునుగోడు ఏప్రిల్ 21 (మనం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ని శుక్రవారం ఆయన నివాసంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పువ్వులగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత లోపాలు పార్టీ స్థితిగతుల గురించి అలాగే పార్టీ బలోపేతానికి సంబంధించిన తదితర అంశాలపై చర్చించారు. అందుకు రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించరని తెలిపారు. ఆయనను కలిసినవారిలో మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల ప్రదీప్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, బోల్లం వెంకన్న యాదవ్, మేకల శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.



## షాదీఖాన నిర్మాణానికి నిధులు

### సీఎం కేసీఆర్ కి ఎంఎల్ఏ లింగయ్య ధన్యవాదాలు



**నకిరేకల్, ఏప్రిల్ 21,(మనం న్యూస్):** నకిరేకల్ లో షాదీఖానా నిర్మాణానికి రూ.1 కోటి రూపాయలు మంజూరు.ఎమ్మెల్యే చిరుమర్తికి జీ.ఓ కాపీని అందజేసిన సిఎం కేసీఆర్.బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పూర్తికి నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్ కు వివరించిన ఎమ్మెల్యే చిరుమర్తి.మే నెలలో ట్రయల్ రన్ వేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సిఎం కేసీఆర్.వాటితోపాటు నియోజకవర్గంలో పలు పెండింగ్ పనులను సిఎం కేసీఆర్ కు వివరించిన ఎమ్మెల్యే చిరుమర్తి.సానుకూలంగా స్పందించిన సిఎం కేసీఆర్, అధిక నిధుల కేటాయింపుకు సముఖత.

## స్వంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేసిన మాదగోని మురళిగౌడ్



**శాలిగౌరారం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :**
నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ఈ సంవత్సరం కొత్తగా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు వల్లాల బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జీ మాదగోని మురళి గౌడ్ స్వంత ఖర్చులతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పూలే అంబేద్కర్ జన జాతర కరపత్రం విడుదల



**నకిరేకల్, ఏప్రిల్ 21,(మనం న్యూస్):** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ కొసం , రాజ్యాంగ రిజర్వేషన్లు , ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతం గా బోయవాడలో నిర్వహించ తలపెట్టిన పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమ కరపత్ర విడుదల కార్యక్రమం లో పాల్గొన్న దైద రవీందర్, మాజీ ఎంఎల్ఏ దైద సుందరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్‌ను సన్మానించిన గౌడ కులస్థులు



**శాలిగౌరారం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ప్రతిష్టించనున్న శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి చంద్రం ఫౌండేషన్ చైర్మన్, తిప్పర్తి మండల మాజీ జెడ్పీటీసీ శ్రీ తండు సైదులు గౌడ్ గారు రూ. 100000 ల విరాళం ప్రకటించాడు. అనంతరం వల్లాల గౌడ సంఘం సోదరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వల్లాల ఎంపీటీసీ మాదగోని కవిత రామలింగం గౌడ్, మాజీ సర్పంచ్ లు కట్టగూరి యాదగిరి గౌడ్, బొడిగె వెంకటేశ్వర్లు గౌడ్, వల్లాల గౌడ సంఘం అధ్యక్షులు కట్టగూరి శ్రీను గౌడ్, పాల సొసైటీ మాజీ చైర్మన్ మాదగోని ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు మాదగోని శివరాణి నాగయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు భూపతి వెంకటేశ్వర్లు గౌడ్, మాదగోని సైదులు గౌడ్, మాదగోని గోపి గౌడ్, కొయిగూరి రమేష్ గౌడ్, భూపతి సత్యనారాయణ గౌడ్, ఆలుదాసు రమేష్ గౌడ్, మాదగోని రాములు గౌడ్, దామోదర్ గౌడ్, వీరబాబు గౌడ్, కట్టగూరి శ్రీను గౌడ్ పాల్గొన్నారు

# ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు : గుత్తా సుఖేందర్ రెడ్డి



**చిట్యాల, ఏప్రిల్ 21(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం కంటి వెలుగు పథకమని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.కంటి వెలుగు పథకం పేద ప్రజలకు గొప్ప వరమని ఆయన తెలిపారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కంటి వెలుగు పథకంలో మంజూరు అయిన కంటి అద్దాలను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సంధర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు . దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా ,అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,వారికి అవసరం అయిన కంటి అద్దాలను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు పథకాన్ని ఢిల్లీ సీఎం కేజ్రివాల్ గొప్ప పథకమని కొనియాడరని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గుర్తు చేశారు.కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం గా కొనసాగిస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పొలగొని స్వామి, కంచర్ల జన్నారెడ్డి, ఉయ్యాల నరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ టిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా చుక్క అశోక్



**మోత్కూర్, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** మోత్కూరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షునిగా చుక్క అశోకుని శుక్రవారం నియమించారు . ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపి రెడ్డి మేఘారెడ్డి ,పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ చక్రవర్తి ,12 వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, బి ఆర్ ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి , ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరేళ్ళ రమేష్, 12వ వార్డు అధ్యక్షుడు కూరెల్ల సైదులు, 12వ వార్డు యువజన విభాగం అధ్యక్షుడు వడ్డేపల్లి నాగేష్, ప్రవీణ్,మధు,నర్సింహా దితరులు అశోక్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ యువజన విభాగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ విజయం కోసం ముమ్మరంగా కృషి చేసి, ఆయనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని, ఇందుకోసం కార్యకర్తలు అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి కృషి చేస్తామని అన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**మోత్కూర్, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రైతు సేవా సహకార సంఘం అధ్యక్షులు కంచర్ల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రములు ప్రారంభించారు ఈ సందర్భంగా పి పి సి దత్తప్పగూడెం లో జడ్పిటిసి గౌరుపల్లి శారధా సంతోష్ రెడ్డి ,అనాజిపురం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి ,పొడిచేడు లో ఎంపీపీ రచ్చ కల్పనా లక్ష్మి నరసింహ రెడ్డి పి పి సి మోత్కూరు (ఏఎంసీ) సంఘ అధ్యక్షులు కంచర్ల అశోక్ రెడ్డి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దలారులను నమ్మి మోసపోవద్దనిరాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతుధర 'ఎ' గ్రేడ్ 2060/- రూలు 'బి' గ్రేడ్ 2040/-లు కొనుగోలు చేస్తున్నామని మరియు రైతులు వరిధాన్యం కొనుగోలుకుధాన్యమును తాలు, చెత్త, లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రములలోఅమ్మి మద్దతు ధర పొందగలరని ఇట్టి సధవుకాశన్ని రైతులందరుసద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమములోసంఘ ఉపాధ్యక్షులు పేలపూడి వెంకటేశ్వర్లు, సర్పంచులు, పెలపుడి మదుఎలుగు శోభ సోమయ్య, జెడ్పీటీసీ గౌరుపల్లి శారద సంతోష్ రెడ్డి,ఎంపీపీ రచ్చ కల్పనాలక్ష్మీ నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిపిరెడ్డి మేఘారెడ్డి రైతు సమన్వయ సమతి మండల కో ఆర్డినేటర్ కొండ సొంమ్మల్లు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన. రమేష్,గజ్జి మల్లేష్, సంఘ డైరెక్టర్లు జిట్టా లక్ష్మయ్య, దేవసరి రాములు. ఎంపీటీసీ ఆకోజు లక్ష్మణాచారి, కో ఆప్షన్ మెంబర్ సాజీత్ పాషా, సంఘ కార్యదర్శి కే వరలక్ష్మీ సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా గొప్ప దానం రక్తదానం

**- ఎంబీఎం ట్రస్ట్**



**కోదాడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం ఈ రక్తదానం వలన ఒకరి ప్రాణాలను కాపాడిన వారు అవుతారని ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు తెలిపారు.కోదాడ పట్టణంలోని లో గల తిరుమల హాస్పిటల్ లో శ్రీరంగాపురం కోదాడకు చెందిన వనపర్తి వీరమ్మకు అత్యవసరంగా ఏబి పాజిటివ్ బ్లడ్ అవసరమని డాక్టర్లు తెలపడంతో ఎంబిఎం బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులైన గుడిబండ గ్రామానికి చెందిన ఎరగని సతీష్ వారికి బ్లడ్ ఇచ్చినారు.ఈ సందర్భంగా ఎంబిఎం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఈ రక్తాన్ని డైరెక్ట్ గా పేషెంట్ కి అందించడం జరుగుతుందని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతలుగా నిలుస్తామని తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా ఉన్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ బిల్లులు రాకుంటే రాజీనామా చేస్తాం

## సర్పంచ్‌ల అల్టిమేటం జారీ




**మోత్కూరు, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** గ్రామపంచాయతీ బిల్లులు రాకుంటే 10 మంది సర్పంచులు రాజీనామా చేస్తామని పొలడుగు సర్పంచ్ మద్రిపల్లి యాదయ్య అన్నారు శుక్రవారం మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మి నరసింహారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా సర్పంచులు అధికారులతో మాట్లాడుతూ సి సి రోడ్లు రైతు వేదికల లీకేజీ పైపులైన్లు మోరీలు క్రీడా ప్రాంగణాలు ట్రాక్టర్ల డీజిల్ బిల్లులు రావడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు బిల్లులు రాకపోవడంతో పనులు సరిగా చేయలేక పోతున్నామని అన్నారు మే1 వరకు గ్రామపంచాయతీ బిల్లులు రాకపోతే పదిమంది సర్పంచులు ముక్కుమూడిగా రాజీనామా చేస్తామని సర్పంచులు అన్నారు ఈ సందర్భంగా గ్రామాల్లో సమ భావన సంఘాలు సమావేశం ఏర్పాటు చేస్తే కనీసం సర్పంచికి అధికారులు సమాచారం ఇవ్వడం లేదని ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి ఎంతమందిని ఎంపిక చేశారని ఎలా తెలుస్తుందని పొలడుగు సర్పంచ్ మద్రిపెల్లి యాదయ్య అన్నారు పొడిచాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఒక బోరు ఉండడం వల్ల నీళ్లు సరిపోవడం లేదని పొడిచేడు సర్పంచ్ పేలపూడి మధు అన్నారు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నచోట వెంటనే ఏర్పాటు చేయాలని సర్పంచ్ రామ్ పాక నాగయ్య అన్నారు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులను కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శారద సంతోష్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి సర్పంచులు ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి కో ఆప్షన్ నెంబర్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిబిరం ప్రారంభం



**తిరుమలగిరి ఏప్రిల్ 21 మనం న్యూస్:** మండల పరిధిలోని గుండెపురి గ్రామ పంచాయితీ కార్యలయంలో రెండో విడుత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటీసి దూపాటి అంజలిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, ఎంపిటిసి జమ్మిలాల్, హెచ్ఓ బిచ్చు నాయక్, డాక్టర్ సుమలతరాణి, సూపర్‌వైజర్ స్వరూప కూమారి, గ్రామ కార్యదర్శి కేతిరెడ్డి మంగ, సరిత, రజిత, ఎల్లేష్, ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తిరుమలగిరి ఏప్రిల్ 21 మనం న్యూస్:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో గల నిరుపేద కుటుంభానికి ఆ గ్రామ యువత రూ. 20వేలను సేకరించి శుక్రవారం మృతుడు జోగు యాదగిరి, కుమారులకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అనారోగ్యంతో గత పదిరోజుల క్రితం మృతి చెందిన యాదగిరికి భార్య కూడా 12 సంవత్సరాల క్రితమే మరణించడంతో తల్లిదండ్రులను కొల్పోయి అనాథలైన పిల్లలకు తమ వంతు సహయంగా ఈ విరాళాన్ని సేకరించి అందించినట్లు అంబేద్కర్, కరుణ యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఆ సంఘాల సభ్యులు ఎర్ర యాదగిరి, చెవిటి జాషువా, దయ యాదవ్, పెరుమాళ్ల పురుషోత్తం, మహేష్, ప్రశాంత్, నరేష్, శాంతి, జోగు, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**....కుర్మేడ్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**చింతపల్లి ఏప్రియల్ 21(మనం న్యూస్):** రైతు సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ....రైతుల పాలిట సీఎం కేసీఆర్ రైతు బంధువుడని ఆయన అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకానికి కాలువ గట్టును పరిశీలన



**తిరుమలగిరి ఏప్రిల్ 21 మనం న్యూస్:** హరితహారంలో భాగంగా ఇరిగేషన్ భూముల్లో మొక్కలు నాటడానికి తగు ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశానుసారం శుక్రవారం డిఎఫ్ఓ సతీష్‌కూమార్, డిఆర్‌డిఎ పిడి కిరణ్‌కూమార్, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డి గుడెం, మండలాలలో ఎస్సారెస్పీ ప్రధాన కాలువ, ఉప కాలువల భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ సతీష్ మాట్లాడుతూ.....మొక్కలను పెంచడానికి అనువైన ప్రదేశాలలో వాటి జాతులకు భూములకు అనుగుణంగా ఎంపిక చేయడం కొరకు పరిశీలించినట్లు, నివేదికను కలెక్టర్‌కు అందజేయనునుట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిడిఓలు, ఈఈ, ఎపిఓలు, ఎంపిఓలు, ప్రజాప్రతినిధలు తదితరులు పాల్గోన్నారు.

# ఆత్యాచారం కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష



**సూర్యాపేట ఏప్రిల్ 21 మనం ప్రతినిధి:** మైనర్ బాలికపై ఆత్యాచారం జరిగిన సంఘటనలో పోక్సో చట్టం కింద అరెస్టు చేసిన పట్టణ పోలీసులు, బాధితులను, సాక్షులను విచారించిన అనంతరం తీర్పును ప్రకటించిన అధనపు సెషన్ జిల్లా కోర్టు నిందితునికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 10వేలు జరిమాన విధించినట్లు జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబంధించిన వివ రాల ప్రకారం సూర్యాపేట పట్టణ పరిధిలోని 2019 సంవత్సరం డిసెంబర్‌లో మైనర్ బాలికపై ఆత్యాచారం జరిగిందని బాధితురాలు తల్లి ఇచ్చిన పిర్యాధు మేరకు చివ్వెంల మండలం మున్యానాయక్ తండాకు చెందిన 35 సంవత్సరాల బాణోతు శ్రీను ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించి పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం 2012, నేరం సంఖ్య 205/2019 ప్రకారం నిందితునిపై కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ ఘటనకు సంబంధించి ధర్యాప్తు అప్పటి సిఐ శివ శంకర్ విచారణ జరిపి నిందితునిపై నేరాభియోగ పత్రాలను కోర్టుకు దాఖలు చేయడం జరిగిందని దీనిపై సాక్షధారాల ప్రకారం బాధితులను, సాక్షులను విచారించి 1వ అధనపు సెషన్ జిల్లా కోర్టు న్యాయమూర్తి హేమలత, నిందితుడు బానోతు శ్రీను నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి నేరస్తునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 10వేలు జరిమాన విధిస్తు తీర్పును ఇచ్చారు. అదేవిధంగా బాధితురాలికి రూ. 7లక్షలను ప్రభుత్వం నుండి మంజురు చేయాలని తీర్పు ఇచ్చారు. ఈ కేసులో శిక్ష పడటంలో బాగా పని చేసిన సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం, పట్టణ సిఐ రాజశేఖర్, కోర్టు పిపి త్యాగారాజు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ క్రిష్ణ, బరోసా సెంటర్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# రంజాన్ తోఫా అందజేత



**పెన్ పహడ్ ఏప్రిల్ 21 మనం న్యూస్:**

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలోని మసిద్‌లో ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సొంత ఖర్చులతో అందిస్తున్న రంజాన్ తోఫాను శుక్రవారం స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మైనార్టీలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి సుధాకర్, ఆ పార్టీ నాయకులు జగన్, శ్రీనివాస్, వెంకన్న,ఖాసీం, సైదా, వంశీ తదితరులు పాల్గోన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి మండల పరిధిలోని మహ్మద పురంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపిపి నెమ్మాది బిక్షం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని, ముఖ్యంగా రైతు బంధు, రైమ బీమా, 24 గం. విద్యుత్, కాళేశ్వర జలాలతో నిరంతరం పంటలకు నీటి సరఫర వంటి అనేక కార్యక్రమాలను కేసిఆర్ ప్రభుత్వం అన్నదాతల ముందుంచిందని, దీంతో ప్రతి రైతు పంట దిగుబడి ఎక్కువగా రావడంతో ఆర్థికంగా నిలదొక్కునే ఏర్పాటును చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్‌నే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత, ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, ఎమ్మార్వో శేషగిరి రావు, ఎంపిటిసి పవన్, ఎపిఎం అజయ్, ఎంపిడిఓ భాణాల శ్రీను, సముద్రాల రాంబాబు, లాలు, భధ్రమ్మ, దేవ్‌లీ, సైదమ్మ, పద్మ పాల్గోన్నారు.

# ప్రతిఒక్కరూ సేవగుణాన్ని అలవర్చుకోవాలి

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**హుజూర్ నగర్,ఏప్రిల్ 21 ,మనంన్యూస్:** పట్టణంలోని మెయిన్ రోడ్డు నందు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు ముక్కా పృద్వీకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లివేంద్రాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలం దృష్ట్యా వివిధ పనులకు వచ్చే ప్రజల కొరకు చల్లివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావు, వీర్లపాటి భాస్కర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్, వంగవీటి సాయిబాబా, ఉప్పల రామనరేష్, ఐవిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేక్షకులకు వినోదాన్ని అనునిత్యం పంచడంలో ముందుండే జీ తెలుగు




**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 21 మనం న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు వినోదాన్ని అనునిత్యం పంచడంలో ముందుండే జీ తెలుగు మరో సరికొత్త సీరియల్‌తో మీ ముందుకు రాబోతుందని జీ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా కలిసి చూసేందుకు విడుదల రాధకు నీవేరా ప్రాణం అను ధారావాహికను ఈ నెల 24 తారీకు రాత్రి 7:30 మీముందుకు రాబోతుందని తెలిపారు. ప్రేక్షక ప్రజలు వీక్షించి తమను ఆదరించాలని, ఇంకా మున్ముందు ప్రజల ఆశీస్సులతో ఎన్నో ధారావాహిక చిత్రాలను జనం ముందుకు తీసుకువస్తామని పేర్కోన్నారు. ఈ ధారావాహికలో ఆసక్తికరమైన మలుపులు, వినోదం, ఇలా అన్ని పాత్రాలతో కూడిన నటనలు ఉంటాయని, నటినటులుగా పరిటాల నిరూపమ్, గొమతి ప్రియా, చైత్రారాయ్, తదితరులు కీలక పాత్రపోషిస్తున్నారని తెలిపారు.

# సర్కార్ పాఠశాలలు దాతల సహాకారన్ని సద్వినియోగం చేసుకోవాలి



**తుంగతుర్తి ఏప్రిల్ 21 మనం న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికొరకు దాతల సహాకారాన్ని తీసుకుని దానిని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వజ్రపు శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కర్విరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుధాకర్ పివిసి సహాకారంతో ఆసంస్థ డైరెక్టర్ మీలా వాసుదేవ్ విలువైన ఫర్నిచర్ గ్రీన్ బోర్డ్, బిరువాలు, శుద్ధ జల ప్లాంట్ ను విద్యార్థులకు సమస్యలు లేకుండా ఉండేందుకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయిన లింగయ్య, వైస్ ఎంపిపి శ్రీశైలం, గుండా రమేష్, యాకయ్య, భోధన సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# మైనార్టీ చైర్మన్‌గా హాఫీజ్



**తిరుమలగిరి ఏప్రిల్ 21 మనం న్యూస్:** తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్‌గా మండల కేంద్రానికి చెందిన మహ్మద్ హాఫీజ్ ఎన్నికైనట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన హాఫీజ్ మాట్లాడుతూ..... తన ఎన్నిక కు సహకరించిన పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఉత్తమ్‌కూమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా మైనార్టీసెల్ చైర్మన్ నిజామొద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యావాదాలు తెలిపారు. హస్తం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలుపై ఎంఎల్ఏ సమీక్ష



**నల్గొండ, ఏప్రిల్ 21(మనం న్యూస్) :** నలగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి తమ క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన, రైస్ మిల్లర్ల సమావేశంలో జిల్లా ఉన్నతాధికాలతో కలిసి.. దాన్ని కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు.. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కొన్ని రైస్ మిల్లుల యజమానులు, అనవసర పేచీలు పెడుతుండటంతో.. అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఉన్నతాధికారులకు సూచించారు, రైస్ మిల్లులకు ఏ ఇబ్బంది వచ్చినా తాను వారికి అండగా ఉంటానని రైతులను మాత్రం ఎలాంటి ఇబ్బందుల గురి చేయకుండ మిల్లర్లు సహకరించాలని కోరారు.. వర్షాలు వచ్చే అవకాశం ఉండటంతో కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు పెట్టించి మిల్లర్లకు పంపాలని ఆదేశించారు. ఇందుకు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లకు, అదనంగా లారీలు పెట్టి వెంటనే కళ్లాల నుండి, ధాన్యాన్ని, తరలించాలని ఆదేశించారు. డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ వెంకటేశ్వర్లు పిడి డిఆర్డిఓ కాళిందిని, డిఎం నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ శ్రీనివాస్.. ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రంజాన్ కానుక




**భువనగిరి, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సొంత నిధులతో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకగా నిత్యవసర సరుకులు గల కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం ముస్లిం సోదరులకు హిందూ ముస్లిం భాయి భాయి అని కులాలకు, మతాలకు అతీతంగా జరుపుకునే రంజాన్ కానుకగా గ్రామాలలో తాజ్పూర్, హనుమాపురం, వడపర్తి, బి ఎన్ తిమ్మాపురం, బస్వాపురం, గ్రామాలలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, ఎంపీపీ నిర్మల. జడ్పిటిసి బీర్ మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ, కేశపట్నం రమేష్, వైస్ ఎంపీపీ, ఏనుగు సంజీవరెడ్డి, హనుమపురం సర్పంచ్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఎంపీటీసీ శ్యామల వెంకటేష్, ఆ. మధుసూదన్ రెడ్డి, జక్కా రాఘవేంద్ర రెడ్డి, అనంతారం సర్పంచ్ చిన్న మల్లికార్జున్ బొమ్మరం సురేష్, తాజ్ పూర్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష్, శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, మాజీ ఎంపీపీ అతికేం లక్ష్మీనారాయణ గౌడ్, రైతు మండల కన్వీనర్ కంచు మల్లయ్య, బసవపురం సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, తిమ్మాపురం ఎంపీటీసీ, ఉడుత శారద ఆంజనేయులు, మాజీ సర్పంచ్ డొక్కా బాలకృష్ణ, సిలివేరు మధు, జిన్నా నరసింహ, రవికుమార్, ( కొండల్ )సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు డొక్కెన ప్రభాకర్, ఉడుత రామచంద్రయ్య, రాగల శ్రీనివాస్, కొండల్ రెడ్డి, హనుమ గంటి వెంకటేష్, ఆముదాల రమేష్ గౌడ్, గోమూరి మైపాల్ రెడ్డి, రాసాల శ్రీశైలం, నాగపురి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



**మాడుగులపల్లి ఏప్రిల్ 21 ( మనం న్యూస్ ) :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం మాడుగులపల్లి కేంద్రంలోని కుక్కడం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో. తోఫా కిట్లను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో రాష్ట్రంలో అన్ని మతాల ఐక్యతను తెలియజేసే విధముగా ప్రభుత్వమే పండగలను నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ, రంజాన్ , క్రిస్మస్ పర్వదినాలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా కుక్కడం గ్రామపంచాయతీలో ఏ ఒక్క బజారు ఖాళీగా లేకుండా సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వీధి వీధికి విద్యుత్ స్తంభాలు, బల్బులు, డ్రైనేజీలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరెన్నో మీ అందరికీ అందినాయి షాద్ ముబారక్ , వృద్ధులకు పింఛన్లు , ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికీ చేరుతున్నాయి ముస్లిం సోదరులకు ఇంకా ఏమైనా పనులు ఉన్నా నేరుగా ఎమ్మెల్యే భాస్కర్ రావు దగ్గరికి వచ్చి పనులు చేయించుకోవచ్చు అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ మోషన్ అలీ ,, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య , పిఎసిఎస్ చైర్మన్ రాములు గౌడ్ , సర్పంచుల ఫోరం మారుతి వెంకట్ రెడ్డి , సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి , మాజీ ఎంపిటిసి పుట్టపద్మ , షబ్బీర్ , జానీ, మహిముద్ , నూకపంగా సోమయ్య, సయ్యద్ ,పుట్ట నాగరాజు, నాగుల్ , నసీర్, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి 45 కోట్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్



**వలిగొండ, ఏప్రిల్ 21 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 45 కోట్లను మంజూరు చేశారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి 45 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు సంబంధించిన జీవోను కూడా తక్షణమే విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధిని సాధించడం జరిగిందని మిగిలిన పనులు అన్నింటిని కూడా సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. తాను కోరగానే ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 45 కోట్లను మంజూరు

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**వలిగొండ ఏప్రిల్ 21 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని మసీద్ వద్ద స్థానిక ఎంపిటిసి పల్సం రమేష్ ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు ఇస్తున్న ఇఫ్తార్ విందు తనకు ఎంతో సంతోషం అందిస్తుందని అన్నారు. రంజాన్ పర్వదినం హిందూ, ముస్లింల మతసామరస్యానికి ప్రతీకగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, ఎంపిటిసి మండల ప్రధాన కార్యదర్శి మామిల్ల రత్నయ్య, ఐటిపాముల సత్యనారాయణ, ప్రభు స్వామి, కొండూరు వెంకటేశం, మహమ్మద్ అఫ్రోజ్, ఐటిపాముల ప్రభాకర్, యూత్ అధ్యక్షుడు పల్సం రాజు, పోలేపాక బిక్షపతి, పోలేపాక సత్యనారాయణ, కళ్లెం మారయ్య, పబ్బు వెంకటరమణ, నరేష్ రెడ్డి ఎల్లంకి నాగరాజు, బొల్లు సందయ్య, ముస్లిం సోదరులు అఖిల్ పాష, జిలాని, సైదాని తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యతకు ప్రతీకగా నిలుస్తున్న ఇఫ్తార్ నాగ శిరీష మోహన్ నాయక్



**నాగార్జునసాగర్ , ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** ముస్లిం పవిత్ర పండగ రంజాన్లో సర్వమత సమ్మేళనం వెల్లి విరుస్తోందని, సామరస్యతకు ఇఫ్తార్ విందులు ప్రతీకగా నిలుస్తాయని నందికొండ 3వ వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ అన్నారు.రంజాన్ పండగను పురస్కరించుకుని శుక్రవారంనాడు ఆవార్డులో ముస్లిం మహిళలకు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.అనంతరం వార్డులోని పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా తో పాటు 500 రూపాయల నగదును అందజేశారు.తదనంతరం ముస్లిం మహిళ సోదరీమణులు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నందికొండ ముస్లిం మైనార్టీ మహిళా అధ్యక్షురాలు ఫాహీమా, ఫర్హీన్,ఆస్మా సుల్తానా,ఆశ, రజియా,సాల్మ,ఖతిజా, నజీమా బేగం,సనా బేగం,దిల్షా,నవరత్న కుమారి,లక్ష్మీ మరియు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ సెంటర్లలో గ్రాడ్యుయేషన్ డే



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 21 (మనం న్యూస్):** 2022-2023 విద్యా సంవత్సరానికి గాను ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేసుకొని ప్రాథమిక పాఠశాలకు వెళుతున్న సందర్భంగా పల్లెర్ల గ్రామంలోని 1,2,3 అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న పిల్లలకు అంగన్వాడి టీచర్స్ గ్రా.మాధవి ఓ.భాగ్యలక్ష్మి గ్రా.అండాలు పిల్లల నైపుణ్య అభివృద్ధి గురించి ప్రోగ్రెస్ కార్డు రూపంలో వారి తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ శంకరమ్మ, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి ఆయాలు, పిల్లలు వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# శ్రీ ఆర్కే హాస్పిటల్ వారి రంజాన్ తోఫా

**భువనగిరి, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** పట్టణంలోని జగదేకపూర్ చౌరస్తా వద్ద గల శ్రీ ఆర్ కె హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా శుక్రవారం అందజేయడం జరిగింది. రంజాన్ పండుగను పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి పండుగ జరుపుకొనుటకు వారికి అవసరమగు నిత్యావసర సరుకులను శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెయ్యి రూపాయల విలువ గల నిత్యవసర సరుకులను 15 పేద కుటుంబాలకు అందజేశారు.

# టిడిపి పార్టీ ఆధ్వర్యంలో పండ్లు స్వీట్స్ పంపిణీ



**కోదాడ, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** హిందూ, ముస్లింల ఐకమత్యానికి, సోదర భావానికి పవిత్ర రంజాన్ మాస ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు.శుక్రవారం రంజాన్ మాసం చివరిరోజు కావడం వలన కోదాడ పట్టణంలోనీ పెద్ద మసీదులో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఫ్రూట్స్,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భిన్న మతాల ఐక్యతకు భారతదేశం గొప్పతనం అన్నారు. ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల మధ్య మతసామరస్యాన్ని పెంచుతాయని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షకులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం పుణ్యకార్యమన్నారు. అనంతరం హిందూ, ముస్లిం భాయి భాయి అంటూ చేతులెత్తి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ఉన్నం హన్మంతరావు,ఉప్పుగొండ్ల శ్రీనివాసరావు,పిడతల శ్రీనివాసరావు, సోమపంగు సహదేవ్,జోర్డాన్,చాంద్ పాషా,శేఖర్,ప్రసాద్,రమేష్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వినతి



**అనంతగిరి ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే చేయాలని కోరుతూ అనంతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ కు వినతి పత్రాన్ని అందించారు ఇట్టి విషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారని తెలిపారు అదేవిధంగా మండలంలోని సర్పంచులకు ఎంపీటీసీలకు పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ విధానాన్ని మొదలు పెట్టే విధంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని వినతి పత్రాలను అందించారు అనంతరం ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షులు అబ్దుల్ ఫరీద్ టీపీఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అక్షయ్ తేజ టీపీఎస్ఎఫ్ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి అజ్మత్ అలీ కోశాధికారి స్వాతి పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి వీరప్రభాకర్ త్రివేణి సునీత రజిత శ్రీకాంత్ సతీష్ గోపి పాల్గొన్నారు.

# తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా జాకిర్

**భువనగిరి ఏప్రిల్ 21 (మనం న్యూస్):** తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీ జిల్లా సహాయ కార్యదర్శి గా ఎండి జాకిర్ నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా గంధమల్ల రాజు, ఉపాధ్యాక్షులుగా కృపాకర్ ఫణిందర్, గుజ్జ నరేష్, ప్రధాన కార్యదర్శి కొల్లోజ్ శివ, కోశాధికారి మొగిలిపాక రాజు, సహాయ కార్యదర్శి ఎండీ జాకీర్, ప్రచార కార్యదర్శి కర్రె గణేష్, కార్యవర్గ సభ్యులుగా దేశ్ పాండ్ నర్సింహాలు నియమితులయ్యారు.



# మత సామరస్యానికి ప్రతీక 'తెలంగాణ'

## –మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, ఏప్రిల్ 21,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలోని మక్కా మజీద్ లో ముస్లీం సోదరులకు దావత్ – ఏ ఇఫ్తార్ విందు ఇచ్చిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పవిత్ర రంజాన్ మాసం మహోన్నతమైనదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ..కటినమైన ఉపవాస దీక్షల ద్వారా వ్యక్తి గత క్రమశిక్షణ అలవడుతుందన్నారు. మతాలకతీతంగా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో, ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుందని విశ్వాసంతో పరిపాలన సాగిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని తెలిపారు. అల్లా ఆశీస్సులు ప్రతీ ఒకరి పై ఉండాలని కోరుకుంటున్నట్లు అన్నారు. ఇఫ్తార్ విందు కు వచ్చిన ప్రతీ ముస్లీం సోదరుడి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, ముస్లిం సోదరులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీపీఆర్‌పై అవగాహన



**తిరుమలగిరి, ఏప్రిల్21(మనం న్యూస్):** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమానికి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సిపిఆర్ గురించి అవగాహన కల్గి ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సీపిఆర్ ద్వారా ప్రాణాన్ని కాపాడవచ్చని తెలిపారు. మనిషి అవయావాలలో గుండెకు మాత్రం ఎప్పుడు రెస్ట్ ఉండదని మనిషి నిద్రిస్తున్న సమయంలో కూడా అది పనిచేస్తుందని చెప్పారు. గుండెపోటు రాకుండా వ్యాయామం, నడక, యోగ వంటి కార్యక్రమాలు చేయాలని కోరారు. వ్యక్తికి గుండెపోటు వచ్చినప్పుడు ఆ వ్యక్తికి సిపిఆర్ ఎలా చేయడం గురించి డాకక్టర్ నాగరాజు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, జడ్పీటీసీ దూపటి అంజలి రవికుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, మున్సిపాలిటి కమీషనర్ దండు శ్రీను, డాక్టర్ మల్లెల వందన, సీహెచ్‌వో బిచ్చునాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖైరున్నిషబేగం, కౌన్సలర్ బత్తుల శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



# రాజేశం మృతి పట్ల సంతాపం

**తిరుమలగిరి, ఏప్రిల్21(మనం న్యూస్):** మండలంలోని జలాల్‌పురం శ్రీమల్లిఖార్జున స్వామి దేవస్థానం ఛైర్మన్ ముత్తినేని సత్యం తండ్రి ముత్తినేని రాజేశం గురువారం రాత్రి మృతి చెందారు. రాజేశం మృతదేహాంపై మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్, కందుకూరి లక్ష్మయ్య, రాముగౌడ్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# బైరెడ్డి రామచంద్రమ్మ మృతికి సంతాపం

**పెన్‌పహాడ్ ఏప్రిల్21(మనం న్యూస్):** మండల పరిధిలోని ఆనంతారం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు బైరెడ్డి పెద్దమట్టారెడ్డి సతీమణి బైరెడ్డి రామచంద్రమ్మ ఇటీవలి కాలంలో ఆనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బైరెడ్డి పెద్ద మట్టారెడ్డి జిల్లాలోనే రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడు అని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మది బిక్షం, జడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేందర్, ఎంపిటీసీ మామిడి రేవతిపరందవములు, పొదిలా నాగార్జున, ఇంద్రసేనరావు, దంతాల వెంకటేశ్వర్లు, కట్ల నాగార్జున, నారాయణరెడ్డి, విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, శోభన్, రవి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



# అంధత్వ నిర్మూలనే తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యం

**పెన్‌పహాడ్, ఏప్రిల్21(మనం న్యూస్):** అంధత్వ రహిత తెలంగాణనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ నెమ్మది బిక్షం అన్నారు. మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కంటిచూపు కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కంటి వెలుగుకార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కంటి చూపు ప్రసాధిస్తున్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ షేక్ షరీప్, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, శ్రీధర్, డాక్టర్ ఆలివేలు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు అంజయ్యముదిరాజ్ హత్య చేసిన నిందితులను శిక్షించాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్21(మనం న్యూస్):** తుంగతుర్తి గ్రామానికి చెందిన వెలుగు అంజయ్యను కిడ్నాప్ చేసి హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ సంఘం మండల నాయకులు కూర శంకర్, జిన్నె ఆశ్విన్, చవ్వసురేష్, చింతల సైదులుముదిరాజ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుంగతుర్తి నియోకజకవర్గంలో ముదిరాజ్‌ల మీద ఒక పద్దతి ప్రకారం దాడులు, హత్యలు జరుగుతున్నాయని అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. హత్యకేసును సమగ్ర విచారణ జరిపి దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు.

# ధాన్యం కొనుగోలుకు అవసరమైన మిల్లులు కేటాయింపు చేయాలి

## – తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం, ఏప్రిల్ 21 (మనం న్యూస్) :** రబీ సీజన్లో పండిన ధాన్యం కొనుగోలుకు అవసరమైన మిల్లులు కేటాయింపు చేయాలని, మొక్కజొన్నలు మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ మిల్లులు కేటాయింపు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసినా ఉపయోగం లేదన్నారు. రబీ సీజన్లో పండిన ధాన్యం కొనుగోలుకు మిల్లుల యాజమాన్యంతో ప్రభుత్వం ముందస్తుగా చర్చలు జరిపి, ఎక్కడికక్కడ ఆయా ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం తరలించాలన్నారు. అలా కాకుండా శాసనసభ్యులు, జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయడం, తర్వాత పది రోజులు అయినా ధాన్యం కాటాలు వేయకపోవడం జరుగుతుందని అన్నారు, మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయి ఉన్న నేపథ్యంలో మద్దతు ధర కూడా రాకుండా రోజు రోజుకూ మొక్కజొన్న ధర క్వింటాల్కు 700 రూపాయలకు పైగా తగ్గిందన్నారు. ప్రభుత్వం వెంటనే మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పెండిరగ్లో ఉన్న రైతుబంధు నిధులు విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, రాయల వెంకటేశ్వరరావు, ఎస్ కె మీరా సాహెబ్ పాల్గొన్నారు.

# బీజేపీ హటావో- దేశ్‌కి భచావో

**– సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్**




**గరిడేపల్లి,ఏప్రిల్21,మనంన్యూస్‌:** గత 8సంవత్సరాల నరేంద్రమోడీ నాయకత్వంలో బీజేపీ పరిపాలన కారణంగా దేశం అన్ని రంగాల్లో విఫలమై ప్రజలు అభద్రతా భావంతో జీవించాల్సిన పరిస్థితి నెలకొన్నదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు శుక్రవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో జరుగుతున్న ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ..... దేశంలో అన్ని ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటికరణ చేయాలనే కుట్రలో భాగంగా, లాభాలలో నడుస్తున్న తెలంగాణ కొంగు బంగారం సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటికరణ చేసి అంబానీ, ఆదానీ లాంటి గుత్తా పెట్టుబడిదారులకు అప్పగించాలనే దుర్భుద్దితో టెండర్లకు పిలిచారన్నారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న హక్కులను నేడు నరేంద్రమోడీ కార్మికుల హక్కులను కూడా కాలరాస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గసభ్యులు యడ్ల అంజిరెడ్డి, రైతుసంఘం జిల్లా నాయకులు బిల్లా కననయ్య, సీపీఐ గ్రామకార్యదర్శి ఆంజనేయులు, తిరపయ్య, భిక్షం పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావుకు ఎమ్మెల్యే వినతి



**చింతపల్లి ఏప్రియల్ 21(మనం న్యూస్) :** దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో అల్ట్రా స్కానింగ్ సెంటర్, సీటీ జీ మిషన్లు,డిండి 10 ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా, చింతపల్లి మండలంలోని కిష్టరాయినిపల్లి గ్రామంలో పల్లెదవాఖాన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శుక్రవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, బాదేపల్లి పులిరాజ్ గౌడ్, పాల్గొన్నారు.

# ముస్లీంలకు తోఫా(నిత్యావసర సరుకులు పంపిణీ)

**....మైనార్టీల సంక్షేమానికి కృషి: గౌడుకొండ్ల 9వ వార్డు సభ్యురాలు మామిడి మాధవి పరమేష్ గౌడ్**



**చింతపల్లి ఏప్రియల్ 21(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లోని 9 వార్డులో ముస్లీం సోదరిమణులకు వార్డు సభ్యులు మామిడి మాధవి పరమేష్ గౌడ్ తోఫా(నిత్యావసర సరుకులు) శుక్రవారం పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముస్లీం-మైనార్టీ సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజవకర్గంలోని అన్నీ గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. గౌడుకొండ్ల గ్రామాభివృద్ధికీ సర్పంచి కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్ బాధ్యతాయుతంగా పని చేస్తూ...ప్రజలకు మౌళిక వసతి సౌకర్యాల కల్పన కోసం ఆమోఘమన్నారు. చింతపల్లి మండలంలో గౌడుకొండ్ల గ్రామాన్ని ఆద్శగ్రామంగా తీర్చిదిద్ది మొదటి జాతీయ అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. 9వ వార్డులోని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకటయ్య, ముస్లీం సోదరిమణులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదివరాహా లక్ష్మీనరసంహిస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**హుజూర్‌నగర్,ఏప్రిల్21,మనంన్యూస్‌:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసిన ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవాలయంలో 16రోజుల పండుగ సందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకం, కుంకుమార్చన, బంగారు పుష్పములతో అష్టోత్తర శతనామావళి, బొడ్డుబండపై పాలిక పూజ, షోడశ ఉపచార, ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాద వినియోగం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభికుశేల్, నందిగామ అంజమ్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ. లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరచార్యులు, ఆలయ సిబ్బంది గోవింద్‌రెడ్డి, కిరణ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కృషి: పీసీసీ సభ్యులు నేనావత్ కిషన్ నాయక్



**చింతపల్లి ఏప్రియల్ 21(మనం న్యూస్):**
ముస్లీం-మైనార్టీల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని టీపీసీసీ సభ్యులు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు.చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్)లో రంజాన్ పండుగను పురస్కరించుకొని హంజ కిషన్ నాయక్ ట్రస్టు ద్వారా పేద ముస్లీంలకు శుక్రవారం 150 మందికీ తోఫా(నిత్యవసరసరుకులు) అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత చిచ్చు పెడుతూ ప్రజల జీవితాలతో చెలగాటుమాడుకోవడం జరుగుతుందని ఎద్దేవా చేశారు.ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమావత్ జగన్‌లాల్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు నేనావత్ ప్రవళిక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.ఇమ్రాన్, రామిని నగేష్, ఎండి.ఖలీల్ బేగ్, 12వ వార్డు సభ్యురాలు ఎండి.రఫీయా, మదారు, రషీద్, వహీద్, అన్వర్, అబ్బాస్, మణీ, కానుకూర్తి శ్రీను, పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా పంపిణీ



**హుజూర్‌నగర్,ఏప్రిల్21,మనంన్యూస్‌:**

మండల పరిధిలోని అమరవరం గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులకు రంజాన్ తోఫాను జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతికగా జరుపుకునే రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లీం సోదరులందరులు శాంతియుతంగా రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ మాజీ సర్పంచ్ ఉస్తేల లింగారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డుసభ్యులు సాముల మట్టారెడ్డి, ఉస్తేల వరలక్ష్మిలింగారెడ్డి, కవితనాగరాజు, సుధీర్‌రెడ్డి, మజీద్ సదర్, షేక్. సలీం, అమీర్, అబ్దుల్, సుకూర్, రజాక్, ఖాసీం, సైదా, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో వార్షికోత్సవ సంబురాలు



**చింతపల్లి ఏప్రియల్ 21(మనం న్యూస్):** చింతపల్లి మండలంతో పాటు గౌడుకొండ్ల, మధనాపురం, జర్పులతండా తదితర అంగన్వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ (వారికోత్సవ సంబురాలు) చిన్నారులతో కలిసి శుక్రవారం జరిపించారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి మాట్లాడుతూ.....కేంద్రాలకు వచ్చే చిన్నారులకు సక్రమంగా విద్యనందించి పౌష్టికాహారం అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జ్ఞానేశ్వరి, సుగుణ, టీచర్లు యాదమ్మ, పద్మావాతి, అంజలి, ప్రమీల, వసీమా బేగం, తదితరులు పాల్గొన్నారు.